14-12-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీకు జ్ఞానమనే మూడవ నేత్రం లభించింది, మీరు త్రికాలదర్శిగా అయ్యారు కానీ ఈ అలంకారాలు ఇప్పుడు మీకు ఇవ్వలేరు ఎందుకంటే మీరు పురుషార్థులు"

ప్రశ్న:- గృహస్థములో ఉంటూ కర్మ తప్పకుండా చేయాలి కానీ ఏ ఒక్క విషయములో తప్పకుండా సంభాళించుకోవాలి?

జవాబు:- కర్మ చేస్తూ, వ్యవహారంలోకి వస్తూ అన్నం యొక్క పథ్యము చాలా ఉంచాలి. పతితుల చేతి భోజనం తినకూడదు, స్వయాన్ని రక్షించుకుంటూ ఉండాలి. కర్మ సన్యాసులుగా అవ్వకూడదు కానీ పథ్యము తప్పకుండా ఉంచాలి. మీరు కర్మయోగులు. కర్మ చేస్తూ తండ్రి స్మృతిలో ఉన్నట్లయితే వికర్మలు వినాశనమవుతాయి.

ఓంశాంతి. తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తారు. ఎవరైనా గీత మొదలైనవి వినిపించేటప్పుడు అంటారు, యదా యదాహి... ఎప్పుడెప్పుడైతే ధర్మ గ్లాని, అధర్మం యొక్క వృద్ధి జరుగుతుందో, అప్పుడు భగవంతుడు వస్తారు. తప్పకుండా ధర్మ గ్లాని జరుగుతుంది. గ్లాని అనగా నింద... కావున భారత్ లో ధర్మ గ్లాని మరియు అధర్మం యొక్క వృద్ధి జరుగుతుంది. ఎప్పుడైతే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందో, నేను అప్పుడే వస్తాను. చాలా దుఃఖము ఉంది, మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. వినాశనం కోసం ముసలములు కూడా తయారుగా ఉన్నాయి. ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు, ఆది సనాతన ధర్మాన్ని స్థాపన చేయడానికి బాబా వచ్చి ఉన్నారు. బ్రహ్మ ద్వారా స్థాపన, శంకరుని ద్వారా వినాశనము, విష్ణువు ద్వారా పాలన... తప్పకుండా ఈ మూడు కర్తవ్యాలు ఇప్పుడు నడుస్తున్నాయి.

ఇప్పుడు మీరు బ్రాహ్మణులు మరియు మీకు తెలుసు, ఇప్పుడు మనం బ్రాహ్మణుల నుండి మళ్ళీ దేవతలుగా అవుతున్నాము. ఇప్పుడు శివబాబాకు మనవలము. శివబాబాకు ఒక పుత్రుడు, ఒక్కరి నుండి తర్వాత పిల్లలైన మీరు ఎంతమంది తయారవుతూ ఉంటారు. పతితులను పావనంగా తయారుచేసే సేవను మీరు చేస్తున్నారు. ఇది అనంతమైన యజ్ఞము. యజ్ఞములో మొత్తం పాత ప్రపంచం స్వాహా అయ్యింది. ఈ యజ్ఞము తర్వాత మళ్ళీ ఏ యజ్ఞము జరగనే జరగదు. సత్య, త్రేతా యుగాలలో ఏ యజ్ఞాలు రచించనే రచించరు. విఘ్నాలను తొలగించేందుకే యజ్ఞాలు రచిస్తారు. ఇది చాలా భారీ విఘ్నము, కావున దీని కోసం పెద్ద యజ్ఞము కావాలి. ఇది అనంతమైన యజ్ఞము. ఇందులో పాత ప్రపంచం యొక్క సామాగ్రి ఏదైతే ఉందో, అదంతా స్వాహా కానున్నది. రుద్రుడు లేక శివబాబా ఒక్కరే. శివుని రూపము ఎలా ఉందో, రుద్రుని రూపము కూడా అలాగే ఉంది. శ్రీకృష్ణుడైతే సాకారుడు, దీని సత్యాతి-సత్యమైన పేరే ఉంది శివ జ్ఞాన యజ్ఞము. శివబాబా అని అంటారు, రుద్ర బాబా అని అనరు. భోళా భండారి అని శివబాబాని అంటారు. ఇది శివబాబా యజ్ఞము. వారి ద్వారా మనకు సృష్టి ఆది మధ్యాంతాల జ్ఞానం లభిస్తుంది. మనకు జ్ఞానమనే మూడవ నేత్రం లభించిందని మీకు తెలుసు. దేవతలకు మూడవ నేత్రము చూపిస్తారు కదా. కానీ ఇది జ్ఞానమనే మూడవ నేత్రము, ఇది బ్రాహ్మణులైన మీకు లభిస్తుంది, దీనితో మీరు దేవతలుగా అవుతారు. అక్కడ మూడవ నేత్రము అవసరము లేదు. కానీ మీకు చూపించలేరు ఎందుకంటే మీరు పురుషార్థులు. నడుస్తూ-నడుస్తూ పారిపోతారు, అందుకే ఫైనల్ రిజల్టు వారు ఎవరైతే ఉన్నారో, వారికే ఈ అలంకారాలు చూపించారు. లేదంటే దేవతల వద్ద శంఖము, చక్రము మొదలైనవి ఏమైనా ఉంటాయా. ఈ సృష్టి చక్రం యొక్క ఆది మధ్యాంతాల జ్ఞానం మీకు వినిపిస్తున్నారు. వారు మళ్ళీ శాస్త్రాలలో స్వదర్శన చక్రముతో ఫలానావారిని హతమార్చారు, ఇది చేసారు అని రాసేసారు. తండ్రి అంటారు, నేను పతితులను పావనంగా చేయడానికి వస్తాను, ఇందులో హింస యొక్క విషయమైతే లేదు. అహింస పరమో ధర్మము అనేది దేవతలకు సంబంధించినది. శ్రీకృష్ణుడు కోసము, మళ్ళీ హింస చేసినట్లుగా ఎలా రాసారు. ఎంత అద్భుతమైన చిత్రాలను తయారుచేసారు. అక్కడే గీతను వినిపిస్తారు, రాజయోగం నేర్పిస్తారు, అక్కడే మళ్ళీ ఎవరినో హతమారుస్తారు. వచ్చి పతిత ప్రపంచాన్ని పావనంగా తయారుచేయండి, రాజయోగం నేర్పించండి అని తండ్రిని దీని కోసమే స్మృతి చేస్తారు. తండ్రి అంటారు, నేను జ్ఞాన సాగరుడిని, నాలెడ్జ్ ఫుల్ ను. మీకు జ్ఞానం లభిస్తుంది, దీనినే అమర కథ అని అంటారు. వారు శివశంకరులు ఒక్కరేనని అంటారు. శంకరుడు సూక్ష్మవతనవాసి, వారు కథను ఎలా వినిపిస్తారు. వారిని నాలెడ్జ్ ఫుల్ అని అనరు. శివబాబా మొత్తం సృష్టి చక్రం యొక్క రహస్యాలను అర్థం చేయిస్తారు. ఈ జ్ఞానం ఎవరి వద్దా లేదు. నాథుడైన తండ్రిని తెలుసుకోని కారణంగానే అనాథలుగా అయ్యారు. పోట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. సత్యయుగంలో గొడవలేవీ ఉండనే ఉండవు. ఏడ్వడము ఉండదు,

రోదించడము ఉండదు... అందుకే మోహజీత్ రాజు యొక్క కథను వినిపిస్తారు. కథలైతే చాలా ఉన్నాయి. ప్రతి ఒక్క ధర్మంలో రకరకాల కథలు ఉన్నాయి, అవన్నీ భక్తి మార్గం యొక్క సామాగ్రి. భగవంతుడిని కలుసుకునేందుకు భక్తి చేస్తారు. అర్ధ కల్పము భక్తి చేస్తూ వచ్చారు. భగవంతుడు ఎవరికీ లభించనే లభించలేదు. ఇప్పుడు తండ్రి పిల్లలైన మీకు పరిచయము ఇచ్చారు. మీరు మళ్ళీ ఇతరులకు ఇవ్వాలి. కొడుకు తండ్రిని ప్రత్యక్షం చేస్తాడు... కావున తండ్రి పరిచయాన్ని ఇచ్చి మీరు అందరికీ జ్ఞానాన్ని తెలియజేస్తూ ఉంటారు.

శివబాబా మన ఆత్మిక తండ్రి అని పిల్లలైన మీ ప్రతి ఒక్కరి బుద్ధిలోనూ ఉంది. మీకు ఇద్దరు తండ్రులు ఉన్నారని కూడా భక్తి మార్గం వారికి అర్థం చేయించాలి. ఒకరు లౌకిక తండ్రి, ఇంకొకరు పారలౌకిక తండ్రి, వారినే గాడ్ ఫాదర్ అని అంటారు. వారు ఈ అనంతమైన రచనను రచించారు. తండ్రి నుండైతే తప్పకుండా వారసత్వం లభిస్తూ ఉంటుంది. వారు ఉన్నదే స్వర్గం యొక్క రచనను రచించేవారు. భారత్ స్వర్గముగా ఉండేది. ఈ లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. వారికి ఈ రాజ్యం ఎవరిచ్చారు? కలియుగాంతంలో ఎవరూ విశ్వానికి యజమానులుగా లేరు. ఇది ఉన్నదే రావణ రాజ్యము, స్వయము వారు కూడా అంటారు, మాకు రామ రాజ్యము, కొత్త ఢిల్లీలో దైవీ రాజ్యము కావాలి. సత్య, త్రేతా యుగాలు రామ రాజ్యము. ద్వాపర, కలియుగాలు రావణ రాజ్యము. ద్వాపరము నుండే భక్తి మార్గం ప్రారంభమవుతుంది. వికారాలు కూడా ప్రారంభమవుతాయి, వాటి గుర్తులు కూడా ఉన్నాయి. జగన్నాథపురి మందిరంలో బయట దేవతలవి అశుద్ధమైన చిత్రాలను తయారుచేసారు. కిరీటము, సింహాసనం మొదలైనవి అవే ఉంటాయి, కేవలం చిత్రాలను వికారీగా చూపిస్తారు. ఎప్పుడైతే దేవతలు వామ మార్గంలోకి వెళ్తారో, అప్పుడు ధరణి అతలాకుతలము కూడా అవుతుంది. వజ్ర-వైఢూర్యాల మహళ్ళు అన్నీ కిందకు వెళ్ళిపోతాయి. పూజ కోసం భక్తి మార్గంలో ఎంత భారీ మందిరాన్ని నిర్మించారు. మీరే పూజ్యులు, మీరే పూజారులు. తండ్రి అర్థం చేయిస్తారు - నేనైతే పూజారిగా అవ్వను. ఒకవేళ నేను అలా అయినట్లయితే నన్ను పూజ్యులుగా మళ్ళీ ఎవరు తయారుచేస్తారు? నేను పతితునిగా అవ్వను, అలా తయారుచేయను. పతితులుగా మిమ్మల్ని రావణుడు తయారుచేస్తాడు, అతడిని కాలుస్తూ వస్తారు. ఈ సమయంలో ఇది పాపాత్ముల ప్రపంచము. పతిత-పావనా రండి, అని పాడుతారు కూడా. మళ్ళీ పతిత-పావనా సీతారామ అని అంటారు. వెంటనే త్రేతాయుగపు రాముడి యొక్క స్మృతి వస్తుంది. ఇప్పుడు వారైతే పతిత-పావనుడు కాదు. తండ్రి ఈ విషయాలన్నీ అర్థం చేయిస్తారు. మీరందరూ సీతలు, ద్రౌపదులు. ఇది ఒక్కరి విషయము కాదు. ద్రౌపదికి ఐదుగురు పతులను చూపిస్తారు. అటువంటి విషయము లేదు. భారత్ యే ప్రాచీనమైన పవిత్ర ఖండముగా ఉండేది ఎందుకంటే ఇది పతిత-పావనుడైన పరమపిత పరమాత్మ జన్మస్థానము. వారు ఇక్కడికి వచ్చి పతితులైన నరకవాసుల ఉద్ధరణ చేసారు. అన్ని ధర్మాల వారు గాడ్ ఫాదర్ ను గుర్తు చేస్తారు ఎందుకంటే అందరూ తమోప్రధానంగా ఉన్నారు. ఇబ్రహీమ్, బుద్ధుడు మొదలైనవారంతా ఈ సమయంలో హాజరై ఉన్నారు. మొదటి నంబరైన బ్రహ్మ కూడా పతిత ప్రపంచంలో ఉన్నారు, ఇంకెవరైనా ఎలా తిరిగి వెళ్ళగలరు. అందరూ ఈ సమయంలో నిర్జీవంగా అయి ఉన్నారు. తండ్రి వచ్చి అందరికీ గతి, సద్గతులను ఇస్తారు. సత్యయుగంలో భారత్ పవిత్రముగా ఉండేది. దేవతల ఎదురుగా పాడేవారు కూడా, మీరు సర్వగుణ సంపన్నులు, సంపూర్ణ నిర్వికారులు... మేము వికారులము. ఈ సమయంలో అందరూ వికారాలలో ఉన్నారు, అందరినీ నిర్వికారిగా తయారుచేయడానికి తండ్రి రావలసి ఉంటుంది. కావున పతిత-పావనుడు తండ్రే అయినట్లు, అంతేకానీ నీటి నదులు కావు. పతిత-పావనుడైన జ్ఞాన సాగరుడి నుండి వెలువడిన జ్ఞాన నదులు మీరు, శివ శక్తి సైన్యము. శివుడి నుండి జ్ఞాన కలశము లభిస్తుంది. తండ్రి అంటారు - పిల్లలూ, గృహస్థ వ్యవహారములో ఉంటూ పవిత్రంగా అవ్వండి. కర్మ కూడా తప్పకుండా చేయాలి. ఇది ఉన్నదే కర్మయోగము. కర్మ సన్యాసమైతే కాదు. వారు భావిస్తారు, ఇంట్లో భోజనం తయారుచేయము, భిక్షతో గడుపుతూ ఉంటాము, అందుకే కర్మ సన్యాసులము. వారైతే ఫకీరులు. అన్నమైతే వికారులదే కడుపులో పడుతుంది, కావున అన్నదోషం కలుగుతుంది. పతిత ఇంటి నుండి అయితే బయటపడతారు, అయినా కూడా, జన్మ అయితే పతిత ఇంటిలోనే తీసుకోవాల్సి ఉంటుంది. మీ పైన కూడా అన్నం ప్రభావము చూపిస్తుంది, అందుకే పథ్యము చేయడం జరుగుతుంది. పతితుల చేతి అన్నము తినకూడదు. ఎంత వీలైతే అంత స్వయాన్ని రక్షించుకుంటూ ఉండండి. కొందరికి చాలా గొడవలు కూడా జరుగుతాయి. ఒక సోదరుడు జ్ఞానంలోకి వస్తారు, రెండవవారు రారు, ఇటువంటి కేసులు చాలా ఉంటాయి. ఇంతటి అనంతమైన రాజ్యం తీసుకుంటారు కావున తప్పకుండా కొన్ని గొడవలు జరుగుతాయి. ఎటువంటి పరిస్థితిలోనూ మిమ్మల్ని మీరు రక్షించుకోవాలి. ముక్తినైతే ఎవరూ పొందరు. మేము జ్యోతిలో లీనమైపోతామని ప్రగల్భాలు పలుకుతూ ఉంటారు. అర్థం చేయిస్తూ-అర్థం చేయిస్తూ చివరికి ఈ విషయం సరైనదేనని వారి బుద్ధిలోకి కూడా వస్తుంది. సత్యయుగం యొక్క ఆయువు ఒకవేళ లక్షల సంవత్సరాలు అయినట్లయితే సంఖ్య చాలా పెరిగిపోతుంది. ఇప్పుడైతే సంఖ్య ఇంకా అన్నింటికన్నా తక్కువగా ఉంది

ఎందుకంటే ఇతర ధర్మాలలోకి కన్వర్ట్ అయిపోయారు. దేవతా ధర్మం వారు సూర్యవంశీయులు. రాముడికి మళ్ళీ క్షత్రియుల గుర్తులను చూపించారు. ఇప్పుడు మీరు ఆత్మిక క్షత్రియులు. మాయపై మీరు విజయం పొందుతారు, ఇందులో అర్థం చేసుకునేందుకు విశాలమైన బుద్ధి కావాలి. యోగం కూడా చాలా సహజము. ఆత్మల యొక్క యోగము పరమపిత పరమాత్మతో జోడించబడుతుంది. యోగాశ్రమాలైతే చాలా ఉన్నాయి కానీ వారంతా హఠయోగము చేయిస్తారు. పరమపిత పరమాత్మతో యోగం జోడించండి అని ఏమైనా అంటారా. పిల్లలైన మీకు తెలుసు - బాబా మనకు మధ్యవర్తి రూపంలో లభించారు. వారంటారు - నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మాలిన్యం తొలగుతుంది. స్మృతి చేస్తూ-చేస్తూ మీరు ముక్తిధామంలోకి వెళ్ళిపోతారు.

తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు - పిల్లలూ, ప్రపంచం పరిస్థితి చూడండి, ఎలా అయిపోయింది. విశ్వానికి యజమానులుగా ఉన్న మీరే, ఇప్పుడు నిరుపేదలుగా అయ్యారు, మళ్ళీ నిరుపేదల నుండి రాకుమారులుగా అవ్వాలి. భారత్ నిరుపేదగా ఉంది. పతిత రాజులు, పావన మహారాజా-మహారాణుల మందిరాలను తయారుచేసి పూజ చేస్తారు. నిరాకారుడైన శివబాబాను పూజిస్తారు. మరి తప్పకుండా వారు ఏదో చేసి ఉంటారు. ఎన్ని మందిరాలు ఉన్నాయి. ఇప్పుడు మీకు తెలుసు, 5,000 సంవత్సరాల క్రితం కూడా వారు వచ్చి రాజయోగం నేర్పించారు. మీరు అనేక సార్లు రాజ్యం తీసుకున్నారు మరియు పోగొట్టుకున్నారు. ఇప్పుడు మళ్ళీ శాంతిధామాన్ని మరియు సుఖధామాన్ని స్మృతి చేయండి, దుఃఖధామాన్ని మరిచిపోతూ ఉండండి. ఇదంతా వినాశనం కానున్నది. మళ్ళీ మీరు స్వర్గానికి యజమానులుగా అవుతారు. తండ్రి అంటారు - నేను మీకు అనంతమైన తండ్రిని కూడా, మీకు అనంతమైన వారసత్వాన్ని ఇచ్చేందుకు వచ్చాను. మీ మనసులో సంతోషముంది, మేము మా రాజధానిని శ్రీమతం అనుసారంగా స్థాపించుకుంటున్నాము. కానీ అంతా గుప్తము. రావణుడిపై విజయం పొందాలి. మాయను జయిస్తే జగత్తును జయించినట్లు అని అంటూ ఉంటారు కూడా. 5 వికారాలపై విజయం పొందాలి. 5 వికారాలను సన్యసించాలి. నావికుడైతే తండ్రి ఒక్కరే. అందరికీ సద్గతినిచ్చే సద్గురువు లేకుండా ఘోర అంధకారం ఉంటుంది. భారత్ లో గురువులైతే చాలామంది ఉన్నారు. ప్రతి ఒక్క స్త్రీకి పతి కూడా గురువే. మరి ఇంతటి దుర్గతి ఎందుకు ఏర్పడింది? అందరూ ఈశ్వరుని రూపాలే, నేను ఈశ్వరుడిని అని అంటారు. మరి యోగం ఎవరితో జోడించాలి? అప్పుడిక భక్తియే ఆగిపోవాలి. మళ్ళీ ఓ భగవంతుడా, అని అంటూ ఎవరిని పిలుస్తున్నారు? ఎవరి కోసం సాధన చేస్తున్నారు? స్వయం ఈశ్వరుడు ఎప్పుడైనా అనారోగ్యం పాలవుతారా ఏమిటి. కానీ అడిగేవారు ఎవరూ లేరు. శాపం లభిస్తుందని భయపడుతూ ఉంటారు. వాస్తవానికి శాపం ఇచ్చేవాడు రావణుడు. తండ్రి అయితే వారసత్వాన్ని ఇస్తారు. రావణుడు శత్రువు, అందుకే కాలుస్తూ ఉంటారు. లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని ఎప్పుడైనా కాలుస్తారా? అసలు కాల్చరు. రావణుడు అంటే ఎవరో ఇప్పుడు మీకు తెలిసింది. సత్యయుగంలో పావన ప్రవృత్తిలో సుఖం ఉండేది. ఇప్పుడు పతిత ప్రవృత్తిలో దుఃఖం ఉంది. ఇప్పుడు దీని వినాశనము జరగనున్నది. భూకంపాలు మొదలైనవి జరుగుతూ ఉండడాన్ని మీరు చూస్తారు. బాబా కూడా ఎప్పటి వరకు కూర్చుని శిక్షణ ఇస్తారు? లిమిట్ ఉంటుంది కదా. రాజ్య స్థాపన జరుగుతుంది మరియు వినాశనం జరుగుతుంది. అంతిమంలో మీరు చాలా ఆనందాలను చూస్తారు, ప్రారంభం కన్నా కూడా ఎక్కువ చూస్తారు. అది అయితే పాకిస్తాన్. ఇప్పుడైతే ఇది వినాశన సమయము. మీకు బాబా చాలా చూపిస్తారు. ఇక ఎవరైతే మంచి రీతిలో చదివి ఉండరో, వారు లోలోపల కుంగిపోతూ ఉంటారు. ఏం చేయగలరు? ఇప్పుడు ఎంత పురుషార్థం చేయాలనుకుంటే అంత చేసుకోండి, పిల్లలనైతే సంభాళించాలి. పిరికివారిగా కాకూడదు. అడుగడుగునా శ్రీమతంపై నడవాలి. తండ్రిని స్మృతి చేస్తూ ఉండాలి. కేవలం ఇందులోనే శ్రమ ఉంది. పాపాల భారం శిరస్సు నుండి ఎలా దిగుతుంది? దీని కోసం సహజయోగము ఉంది. ఇది జ్ఞాన బలము, యోగ బలము. దీనితో మాయపై విజయం పొంది విశ్వానికి యజమానులుగా అవుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతంపై జ్ఞానబలం మరియు యోగబలంతో మాయపై విజయాన్ని పొందాలి. వినాశనానికి ముందే తమ వికర్మలను వినాశనం చేసుకోవాలి.

2. అనంతమైన రాజ్యాన్ని తీసుకునేందుకు ప్రతి విషయంలోను స్వయాన్ని రక్షించుకుంటూ ఉండాలి. అన్నదోషము

నుండి చాలా సంభాళించుకోవాలి.

వరదానము:- సంగమయుగం మహత్వాన్ని తెలుసుకొని స్నేహము యొక్క అనుభూతులలో ఇమిడిపోయే సంపూర్ణ జ్ఞానీ యోగీ భవ

సంగమయుగము పరమాత్మ స్నేహము యొక్క యుగము. ఈ యుగం యొక్క మహత్వాన్ని తెలుసుకొని స్నేహము యొక్క అనుభూతులలో ఇమిడిపోండి. స్నేహ సాగరుడు స్నేహము యొక్క వజ్రాలు, ముత్యాలను పళ్ళాలలో నింపి ఇస్తున్నారు, కనుక స్వయాన్ని సదా నిండుగా చేసుకోండి. కొద్దిపాటి అనుభవంలోనే సంతోషపడిపోకండి, సంపన్నంగా అవ్వండి. ఈ పరమాత్మ ప్రేమ అనే వజ్రాలు - ముత్యాలు అమూల్యమైనవి, వీటితో సదా అలంకరింపబడి ఉండండి ఎందుకంటే ఈ స్నేహమే యోగము మరియు స్నేహంలో ఇమిడిపోవడమే సంపూర్ణ జ్ఞానము. ఇటువంటి ఆత్మిక స్నేహాన్ని సదా అనుభవం చేసేవారే సంపూర్ణ జ్ఞానులు-యోగులు.

స్లోగన్:- ఎవరైతే వ్యర్థం యొక్క ఫీలింగ్ నుండి అతీతంగా ఉంటారో, వారే మాయాజీతులుగా అవుతారు.